# రెస్పెక్టడ్ ట్రైప్ బెగ్గర్ ★

రచన :
"జింబో"

ఆ రోజు శనివారం—

కాలేజి కెళ్ళాను. మొదటి పీరియడ్ లీజర్ అన్న సంగతి కాలేజికి వచ్చేవరకు జ్ఞాపకం లేదు. నాలాగే నా క్లోజ్ ఫ్రెండ్స్ రమేష్, ప్రసాద్ వచ్చారు. ముగ్గురం కలిసి అలా కాలేజిలో తిరిగాము. తిరిగి తిరిగి విసుగొచ్చి—

"రీడింగ్ రూంలో కెళ్దామా?" అన్నాడు నేను.

"వద్దురా! ఇంత తొందరగా మన కాలేజికి పేపర్స్ రావురా! అన్నీ పాతవే వుండి వుంటాయి. అలా లాన్‌లో కూర్చుందాం పదా!" అంటూ దారితీసాడు రమేష్.

ముగ్గురం వెళ్ళి లాన్‌లో కూర్చున్నాం.

"ఒరేయ్! మ్యాట్నీ కెళ్దామా? కొత్త సినిమా వచ్చింది" అన్నాడు ప్రసాద్.

"వెళ్దాం కాని...ప్రస్తుతానికి నా దగ్గర డబ్బుల్లేవు" అన్నాను.

"పర్వాలేదులే ... ఈరోజే నాకుఇంటి దగ్గర నుండి 'మని ఆర్డర్' వచ్చింది" అన్నాడు ప్రసాద్.

సినిమాకు వెళ్దామని అనుకున్నాం.

అప్పుడె...

మావద్దకు ఒక యువకుడు వచ్చాడు. దాదాపు ఇరువై రెండు సంవత్సరాలుంటాయి. ఆయన వేసుకున్న బట్టలు కొద్దిగా మాసివున్నాయి. తల వెంట్రుకలు చిందర వందరగా వున్నాయి. నాలుగు రోజుల నుంచి గడ్డం గీసుకోలేదేమో...చాల పెరిగివుంది. మనిషి ఫర్వాలేదు, అందంగా లావుగా వున్నాడు.

"సార్! నే చెప్పేది కాస్త వినండి ప్లీజ్!" అన్నాడతను.

? మార్కు మొహాలతో మేం అతని వైపు చూశాం.

మా వూరు ఇక్కడికి యాభై మైళ్ళ దూరంలో వుంది. మా అక్కయ్య వాళ్ళ వూరు వెళ్ళి వస్తున్నాను. నేను ఇక్కడ బస్సు మారాలి. టైం వుందని హోటల్ కెళ్ళాను. అక్కడ నా పర్సు ఎవరో కొట్టేశారు. నిన్నటి నుంచి వూరంత తిరిగాను. ఎందర్నో డబ్బు లడిగాను. అందరూ తిట్టడం మినహా ఏ సహాయం చెయ్యలేదు. మీరు సానుభూతితో నాపరిస్థితి అర్థం చేసుకొని నాకు సహాయం చెయ్యండి ప్లీజ్! మీరు ముగ్గురే నాకు డబ్బులివ్వాలంటే కష్టం, అందుకని మీ ఫ్రెండ్స్ సర్కిల్‌లో కొందర్నడిగివ్వండి" అని తన ఉపన్యాసం ఆపాడు.

అతన్నిచూస్తే మాకు జాలేసింది. అతను చెప్పిందంతా వాస్తవంగా తోచింది.

అతని పరిస్థితిని కొందరు మిత్రులకు, మాకు చాల పరిచయంవున్న మిత్రులకు వివరించి వాళ్ళ దగ్గర డబ్బు అడిగి, అతని కిప్పించాం. మాకు కృతజ్ఞతలు చెప్పి అతను వెళ్ళిపోయాడు.

"మనమనుకున్న సినిమా ప్రోగ్రాం క్యాన్సిల్ ఆయెకదరా! నాదగ్గరవున్న ఎనిమిది రూపాయలు వాడికే ఇచ్చేశాను" అన్నాడు ప్రసాద్.

"పోనీలేరా! ఏదో సహాయం చేశామన్న తృప్తివుంది కదా!" అన్నాడు రమేష్.

ఇవ్వాళ సాయంకాలం నేను మావూరెళ్తున్నాను. మళ్ళీ సోమవారం వస్తాను. ఆరోజే చూద్దాం" అన్నాను నేను.

బస్టాండు నిండా జనం.

రేపు సెలవు కదా! నాలాగా అందరూ వాళ్ళ వూళ్లకు వెళ్తున్నట్టున్నారు. మా వూరెళ్లే బస్సు రావడానికి ఇంకా అరగంట పైముంది. అందుకని అక్కడేవున్న హోటల్లో కెళ్ళాను. టీకి ఆర్డరిచ్చాను. అక్కడ వున్న పేపర్ తీసికొని చదువసాగాను.

నా ముందు కుర్చీలోకి ఎవరో వచ్చినట్టు న్నారు. కుర్చీ కదిలిన చప్పుడైంది. నేను అలాగే చదవడంలో నిమగ్నమై పోయాను.

ఎవరో పిల్చినట్టుగా అనిపిస్తే నా కళ్ళు చద వడం ఆపేశాయి. నా చెవులు వినడం ప్రారం భించాయి.

"మాష్టారూ! నే చెప్పేది కాస్త వినండి" అంటున్నా రెవరో.

"ఆఁ! వింటున్నాను" అలాగే పేపరు చూస్తూ అన్నాను.

"మాది ఈ వూరు కాదు మాష్టారూ! నా పర్సు ఎవరో కొట్టేశారు. నాకిక్కడ తెల్సిన వాళ్ళెవరు లేరు. మా వూరువెళ్ళాలంటే ఐదు రూపాయలు కావాలి. మీరీ సహాయం చేసా రంటే మా వూరెళ్తాను. వెళ్ళగానే మీ డబ్బు మీకు పంపిస్తాను-ప్లీజ్!" అంటున్నా డతను.

ఆయన గొంతు ఎక్కడో విన్నట్టనిపించింది. ప్రొద్దుటి సంఘటన జ్ఞాపకం వచ్చింది.

నా ఎదురుగా వున్న పేపరు తీసి అతని వైపు చూసాను. అతనెవరోకాదు, ప్రొద్దున మేం డబ్బు వసూలు చేసి ఇచ్చామే-అతనే ఇతను. అతను నన్ను గుర్తించినట్టున్నాడు.

పరుగులాంటి నడకతో బయటకు నడిచాడు "రెస్పెక్టెడ్ లైఫ్ బెగ్గర్."

8

# : వెంకటేశ్వర శతకం :

★

ఆకలాక లనుచు, అరచిన భిక్షులన్
గెంటివేతు రెపుడు, గేలిఁజేసి
రాతికేల భోగ, రాగాలు యేలరా
వినుర కలియుగేశ వెంకటేశ.

ఓట్లు కోసమెపుడు, నోట్లెన్నో వెచ్చించి
మాటలెన్నో బల్కు, మాయగాండ్రు
మానలేరు కొన్ని, మాయవేషాలను
వినుర కలియుగేశ వెంకటేశ.

సూటుబూటువేసి, నోట్లు పోకెట్లేసి
రోడ్లమీద తిరుగు, రోమియోలు
వాక్కులెన్నోఁబల్కు, వాసి గన్నయటుల
వినుర కలియుగేశ వెంకటేశ.

ధనము గల్గినంత, దానమెల్లపుడు మేఁ
జేతు మనుచుఁబల్కు, చెడ్డవారు
మాటనెన్నో బల్కు, మంచిలేనియెడల
వినుర కలియుగేశ వెంకటేశ.

మతము లెన్నియున్న, మంచిఁజేయుననుచు
గొంతు కోతురయ్య, కోతిగాండ్రు
మతము లసలెలేవు, మనయిలపైననే
వినుర కలియుగేశ వెంకటేశ.

రాత్రులందు తిరుగ, రాదు రాయూరోరి
యావనంబు నందు, యువకులారఁ
జేయ కేమియెపుడు, చెడ్డన్నదంతను
వినుర కలియుగేశ వెంకటేశ.

ఆవగింజకున్న, ఆచరణేలేక
నీతులెన్నోఁ బల్కు, నీచులంత
నీతులేలనయ్య, నిజ వర్తనల్ లేని
వినుర కలియుగేశ వెంకటేశ.

— కేతిరెడ్డి సింహాచల నాయుడు.